క్లుప్తంగా

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



స్టేషనరీ అందజేస్తున్న యూత్ సభ్యులు

యాచారం: మండల పరిధి నందివనపర్తి ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బుధవారం జై భీమ్ యూత్ ఎడ్యుకేటెడ్ యూత్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు మరాటి వివేక్ మాట్లాడుతూ.. పాఠశాల విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని, పరీక్షలు బాగా రాసి, మంచి మార్కులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్‌నాయక్, వెంకటేశం, యూత్ సభ్యులు ప్రశాంత్, శివాజీ, శ్రీనాథ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న జోసఫ్

యాచారం: ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని మండల పరిధి కుర్మిద్ద గ్రామంలో బాటసారుల దాహార్తి తీర్చడం కోసం మాజీ ఉప సర్పంచ్ జోసఫ్ పలు కాలనీలలో చలివేంద్రాలను ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

కడ్తాల్: ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధి చల్లంపల్లి గ్రామానికి చెందిన గుర్క కృష్ణ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందాడు. వైద్య ఖర్చులు అధికమవడంతో ఆర్థిక సహాయం కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా.. ఎమ్మెల్యే సహకారంతో రూ.54 వేల చెక్కు మంజూరయింది. ఈ మేరకు బుధవారం బాధితుడికి ఎమ్మెల్యే కసిరెడ్డి.. చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా నాయకుడు చల్లా సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ తదితరులు ఉన్నారు.

ఠాణాలో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందు ఇస్తున్న పోలీసులు

కడ్తాల్: రంజాన్ సందర్భంగా ఠాణాలో విధులు నిర్వహిస్తున్న మహ్మద్ అఫ్రోజ్‌కు సీఐ శివప్రసాద్, ఎస్‌ఐ వరప్రసాద్‌ల ఆధ్వర్యంలో బుధవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. అనంతరం అఫ్రోజ్‌కు సీఐ, ఎస్‌ఐతో పాటు సిబ్బంది రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఎస్‌ఐ చంద్రశేఖర్, సిబ్బంది రాంకోటి, శ్యాంసన్, దశరథం తదితరులు ఉన్నారు.

భగత్‌సింగ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఏఐవైఎఫ్ నేతలు

తుర్కయంజాల్: భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్ కోరారు. బుధవారం ఇంజాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వర్ధంతి వాల్‌పోస్టర్‌ను విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు.

నేడు బండలాగుడు పోటీలు

ఆమనగల్లు: తలకొండపల్లి మండలం పడకల్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 20న ఒంగోలుజాతి ఎడ్ల రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఈ పోటీల్లో పది మంది విజేతలకు దాతల సహకారంతో నగదు బహుమతి ప్రదానం చేయనున్నామని చెప్పారు. వరుసగా.. మొదటి నుంచి పదో విజేత వరకు ఇలా.. రూ.1.20 లక్షలు, రూ.90 వేలు, రూ.80 వేలు, రూ.70 వేలు, రూ.60 వేలు, రూ.50 వేలు, రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.15 వేలు, రూ.10 వేల నగదు అందజేయనున్నామని పేర్కొన్నారు. పోటీల్లో అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వామ్మో.. భౌ..భౌ

- గ్రామ సింహాల ఉగ్రరూపం
- ఆదిబట్లను వణికిస్తున్న వీధి కుక్కలు
- ఒకే రోజు ముగ్గురు చిన్నారులపై దాడి
- పశుసంపద, పందులను వదలని వైనం



ఆదిబట్లలో పందిపై దాడి చేస్తున్న కుక్కలు

వీధి కుక్కలు ఉగ్రరూపం దాల్చుతున్నాయి. గుర్రుమంటూ చిన్నాపెద్దా తేడా లేకుండా మీదకు దూసుకొస్తున్నాయి. మనుషులే కాదు.. ఇతర జంతువులు, పక్షులు, కనిపించినా భౌభౌ మంటూ వెంబడించి దాడి చేస్తున్నాయి. దీంతో బయటకు వెళ్లాలంటే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వామ్మో వాటి బారి నుంచి కాపాడాలని వేడుకుంటున్నారు.

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం. రాజధాని హైదరాబాద్‌కు సమీపంలో ఉండి, హైటెక్ నగరంగా పేరుప్రఖ్యాతులు పొందుతోంది. ఐటీ కంపెనీలు, రియల్ ఎస్టేట్ రంగానికి, ఏరోస్పేస్ దిగ్గజాలకు నిలయంగా మారింది. అయినప్పటికీ.. అడ్డూ అదుపు లేకుండా గ్రామ సింహాలు గుంపులుగా సంచరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పురపాలికలో 15 వార్డులు ఉన్నాయి. ఎంపీపటేల్‌గూడ, మంగళ్‌పల్లి, ఆదిబట్ల, రాందాస్‌పల్లి, బొంగ్లూర్, కొంగరకలాన్‌లు ఉన్నాయి. ముఖ్యంగా ఆదిబట్ల టౌన్, టీసీఎస్, మంగళ్‌పల్లి ఎక్స్‌రోడ్డు ప్రాంతాల్లో హోటల్ వ్యాపారం జోరుగా సాగుతుంటోంది. అయితే వాటి నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా ఆహార వ్యర్థ పదార్థాలు రోడ్లు, వీధుల్లో ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. అలా పడేసిన వ్యర్థాలను తింటున్న కుక్కలు.. విచిత్రంగా ప్రవర్తిస్తున్నాయి. మనుషులతో పాటు ఇతర జంతువులు కనిపించినా ఎగబడుతున్నాయి. వెంబడించి కాటువేస్తున్నాయి.

కుక్కను పట్టుకోవడానికి రూ.1600

మున్సిపాలిటీలో కుక్కల బెడద నివారణకు రెండేళ్లుగా అధికారులు దృష్టి సారించారు. వాటిని బంధించడానికి స్వతంత్ర్య అనే ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించారు. బడంగ్‌పేట్, ఆదిబట్ల పురపాలికలకు కాంట్రాక్టు ఇవ్వడంతో రెండు చోట్ల కుక్కలను పట్టడం ఇబ్బందికరంగా మారిందని అధికారులు పేర్కొంటున్నారు. ఒక్క కుక్కను పట్టుకోవడానికి రూ.1600 వెచ్చించాల్సి వస్తుందని, ఇప్పటికే 1300లకు పైగా పట్టుకొని కుటుంబ నియంత్రణ చేయించినట్లు అధికారులు తెలిపారు. కు.ని చేసి వదిలిపెట్టడం తప్ప చేసేదేమీ లేదని వెల్లడిస్తున్నారు. దీని వలన ప్రజల చేత, జంతు ప్రేమికుల చేత చీవాట్లు తింటున్నామని అధికారులు పేర్కొనడం గమనార్హం.

ముగ్గురు చిన్నారులపై..

ఆదిబట్ల పట్టణంలో ఈ నెల 12న పల్సా రాజు కుమారుడు పునిత్ సాయి(7) ట్యూషన్ నుంచి తిరిగి వస్తుండగా.. వెనకాల నుంచి వచ్చిన కుక్క దాడి చేసి చేసింది. దీంతో బాలుడి వీపు వెనకాల పెద్దగా కాట్లు పడ్డాయి. అదే రోజు పల్సా రమ్యశ్రీ బాలిక పై దాడి చేసి విచక్షణా రహితంగా కరిచింది. మహేందర్‌గౌడ్ కూతురును కరిచి గాయపరిచాయి. గడిచిన కొద్దికాలంలో మున్సిపాలిటీ పరిధిలో 10 మందికి పైగా కుక్కలు కరిచాయని పురప్రజలు పేర్కొంటున్నారు. టీసీఎస్, రాంచంద్రయ్య విగ్రహం సమీపంలో ఓ పందిని కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి చంపేశాయి. పంది స్థానంలో చిన్న పిల్లలు ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో ఊహించుకుంటే భయంగా ఉందని, పశువులు, మేకలు, కోళ్లపై దాడులు చేస్తున్నాయని వాపోతున్నారు.



గాయపడిన పునిత్‌సాయి

ఖర్చు భరించలేక..



నా బిడ్డ ట్యూషన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా కుక్కలు కరిచాయి. వారం రోజులు అవుతోంది. రూ.12 వేలు టీకాలకు ఖర్చు అవుతుందన్నారు. అంత భరించలేక నారాయణగూడకు తీసుకెళ్లాను. పదో తరగతి పరీక్షలు రాయబోయే చిన్నారి ఇప్పుడు ఈ స్థితిలో ఉంది. కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలి.

– పల్సా శంకర్, ఆదిబట్ల

తరిమేయాలి



నా కుమారుడు పునిత్ సాయి ట్యూషన్‌కు వెళ్లి వస్తుండగా కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించాను. రూ.20 వేలు ఖర్చు అయింది. కుక్కలను చూస్తే పిల్లలు బయపడిపోతున్నారు. వాటిని తరిమేయాలి.

– రాజు, ఆదిబట్ల

చర్యలు చేపట్టాం



మున్సిపాలిటీలో కుక్కల నివారణ చర్యలు చేపట్టాం. ఇప్పటికే ఓ ప్రైవేటు సంస్థకు బాధ్యతలు అప్పగించాము. ఇప్పటి వరకు 1300లకు పైగా కుక్కలకు కుటుంబ నియంత్రణ చేయించాము. నివారణ కోసం ఒక్కో కుక్కకు రూ.1600 ఖర్చు చేస్తున్నాం. తగిన చర్యలు చేపడుతున్నాం.

– బాలకృష్ణ, కమిషనర్, ఆదిబట్ల

అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలం

- సాధ్యంకాని హామీలతో మోసం
- అబద్ధాలకు ప్రతిరూపం బడ్జెట్
- మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



కడ్తాల్: అధికారమే లక్ష్యంగా.. ఆచరణ సాధ్యం కానీ హామీలతో అందలమెక్కిన కాంగ్రెస్ పార్టీ, అన్ని రంగాల్లో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ విమర్శించారు. అసత్య ప్రచారంతో ఆరు గ్యారంటీలకు అనుబంధంగా 420 హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రితో పాటు, మంత్రులు మా దగ్గర ఏమీ లేవని, హామీలను అమలు చేయడం సాధ్యం కాదంటూ నిండు అసెంబ్లీలో చెప్పడం, హామీల నుంచి తప్పించుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

అంకెల గారడీ

2025- 26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ అని, కాంగ్రెస్ పార్టీ అబద్ధాలకు ప్రతిరూపమని ఆయన వర్ణించారు. బడ్జెట్‌లో తెలంగాణ రైతాంగానికి, వృద్ధులు, వితంతువులు, విద్యా వ్యవస్థపై స్పష్టత లేని కూర్పులాగా ఉందని పేర్కొన్నారు. 2024- 25లో బీసీల సంక్షేమం కోసం రూ.9 వేల కోట్లకు పైగా బడ్జెట్‌లో కేటాయించారని, కానీ ఖర్చు చేయకుండా ప్రస్తుత పద్దులో రూ.11 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదమని విమర్శించారు. ఈ బడ్జెట్‌లో కల్యాణమస్తు తులం బంగారం ప్రస్తావనలేదని, ఆటో వాలల గురించి ఆలోచించే నాథుడు లేడని మండిపడ్డారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ఘటనపై ఎలాంటి వివరణ, చర్చ లేక పోవడం బాధకరమన్నారు.

పేదల బడ్జెట్ కాదు

గ్రామాలు, తండాల్లో తాగునీటి సమస్యలు ప్రభుత్వానికి కనిపించడం లేదని మాజీ ఎమ్మెల్యే మండిపడ్డారు. ఇదీ పేద ప్రజల బడ్జెట్ కాదని, ముమ్మాటికీ ఢిల్లీ గులాంలకు మూటలు పంపే పద్దు అని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో రైతుభరోసా, రుణమాఫీ లేదు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకునే దిక్కు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిపాలన చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటికైనా ఆత్మ పరిశీలన చేసుకోవాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

అంకెలు చూపారు



లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: 'కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక.. ప్రవేశ పెట్టిన రెండో బడ్జెట్ ఇది. కేవలం అంకెల గారడే తప్ప.. ఏమీ లేదు' అని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి విమర్శించారు. 2025-26 బడ్జెట్ నేపథ్యంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు పొంతన లేదని ఆరోపించారు. పేద ప్రజల కష్టాలు తీర్చే పద్దు కాదని, ఆరు గ్యారంటీలతో పాటు, నాటి హామీలకు అసెంబ్లీ సాక్షిగా మంగళం పాడుతూ.. అన్ని వర్గాలను మోసం చేసిన బడ్జెటని అభివర్ణించారు. ఆరు గ్యారంటీలు నెరవేర్చే వరకు.. ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రజల పక్షాన పోరాడతామని స్పష్టంచేశారు.

విద్యాశాఖకు నామ మాత్రమే

మంచాల: విద్యాశాఖకు గత సంవత్సరం కంటే 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో 0.20 శాతం కేటాయింపులు తగ్గడం శోచనీయమని ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏ.వీ. సుధాకర్ అన్నారు. రాష్ట్ర బడ్జెట్ నేపథ్యంలో బుధవారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15శాతం హామీకి ఆమడ దూరంలో నిధులు కేటాయించడం దారుణమని పేర్కొన్నారు. ఈ సంవత్సరం రూ.3,04,965 కోట్ల బడ్జెట్‌లో విద్యకు రూ.23,108 కోట్లు(7.57శాతం) కాగా.. గత సంవత్సరం రూ.2,74,058 కోట్ల పద్దులో విద్యకు కేటాయించింది.. రూ.21,292 కోట్లు (7.77శాతం) అని పేర్కొన్నారు. అంకెల్లో రూ.1,816కోట్లు పెరిగినట్లుగా చూపిస్తున్నప్పటికీ.. శాతాల్లో చూస్తే గతేడాది కంటే తగ్గిందని వెల్లడించారు. విద్యాశాఖ పరిధిలో ఉన్న 26,067 పాఠశాలలను గాలికి వదిలేసి, రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల గురించి రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడటం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడానికి ఈ నిధులు సరిపోవని, నాణ్యమైన విద్యను అందించడానికి మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కేటాయింపులు జరిపితే బాగుండేదని అభిప్రాయం వ్యక్తంచేశారు.

ధీర వనిత మల్లు స్వరాజ్యం

- ఆమె ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సామెల్



మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సీపీఎం నేతలు

ఇబ్రహీంపట్నం: ధీర వనిత మల్లు స్వరాజ్యం అని, ఆమె ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సామెల్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నంలోని పాషనరహరి స్మారక కేంద్రంలో బుధవారం ఆమె చిత్రపటానికి సీపీఎం నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సామెల్ మాట్లాడుతూ.. నేటి తరానికి మల్లు ఆదర్శప్రాయురాలని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చిన్న వయస్సులోనే ఎర్ర జెండాను చేతబట్టి, పోరాట పటిమ కనబరిచిన ధీర వనిత మల్లు స్వరాజ్యమని కొనియాడారు. మహిళలను చైతన్య పరచి ఉద్యమాల వైపు నడిపించిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. సీపీఎం నాయకులు బుగ్గరాములు, జంగయ్య, జగన్, ఎల్లేష్, వెంకటేశ్, ముసలయ్య, పురుషోత్తం, ఆనంద్, యాదగిరి, రవి, శ్రీకాంత్, మహంకాళి, స్వామి, భిక్షపతి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

షాబాద్: వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీఓ శ్రీనివాస్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో గ్రామస్తులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. గ్రామస్తులతో కలిసి ఆయన చలివేంద్రాన్ని ప్రారంభించారు.

వేతనం చెల్లించాలని కలెక్టరేట్‌కు తరలిన ఆశలు

కేశంపేట: తమకు ఫిక్స్‌డ్ జీతం చెల్లించాలని కోరుతూ మండల కేంద్రం నుంచి ఆశ కార్యకర్తలు బుధవారం కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆశలు మాట్లాడుతూ.. గత కొంత కాలంగా తమకు ఫిక్స్‌డ్ జీతంను చెల్లించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. తమకు పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సెలవులతో కూడిన వేతనం అందించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను అందించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుజాత, వసంత, పద్మ, జ్యోతి, పర్వీనా, సంతోష, స్వప్న, అనురాధ, గీత, సరస్వతి, కరుణ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సమన్యాయం



కడ్తాల్: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఆమనగల్లు: మాట్లాడుతున్న పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్

- మాటనిలబెట్టుకున్న ప్రభుత్వం
- బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నేతలు

ఆమనగల్లు: సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు అసెంబ్లీలో ఆమోదించామని ఆయన చెప్పారు. నగరంలోని ఆయన నివాసంలో కల్వకుర్తి, ఆమనగల్లు, తలకొండపల్లి మండలాలకు చెందిన పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా పై రెండు బిల్లులను ఆమోదించామని, ఇది చరిత్రలో నిలిచిపోనుందని పేర్కొన్నారు. మాట ప్రకారం బీసీ కులగణన చేపట్టామని, బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించామని వివరించారు. బిల్లుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని, పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, నాయకులు సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బాబా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రాత్మక ఘట్టం

బీసీ కులగణన అనంతరం బీసీలకు రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీ, శాసన మండలిలలో ఆమోదించడం చరిత్రాత్మకమని, ఈ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహులు అన్నారు. బిల్లులు ఆమోదం పొందిన నేపథ్యంలో ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారిపై రాజీవ్‌చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం చరిత్రలో నిలిచిపోయే ఘట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ ఎంపీపీ ధనుంజయ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికాంత్‌గౌడ్, కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు దళపతిగౌడ్, మార్కెట్ డైరెక్టర్ శ్రీశైలం, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, నాయకులు ఖలీల్, పర్వతాలు, ఖాదర్, కాలె మల్లయ్య, మైసయ్య, వెంకట్‌రెడ్డి, అలీం, రాఘవేందర్, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

బిల్లుల ఆమోదం నేపథ్యంలో తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్‌రెడ్డి, పీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అజీం, నాయకులు కృష్ణ, డేవిడ్, రేణురెడ్డి, చిత్తరంజన్, యాదగిరి, పాండు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడం చరిత్రాత్మకమని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి అన్నారు. బిల్లుల ఆమోదం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ బుధవారం పార్టీ శ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల సంక్షేమాభివృద్ధికి కట్టుబడి ఉందని, యువ వికాస పథకంతో వారికి ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించేందుకు తోడ్పాటు నందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బీచ్యానాయక్, రాజేశ్, రవి, లక్ష్మయ్య, లక్పతినాయక్, రామకృష్ణ, షాబుద్దీన్, ఇమ్రాన్‌బాబా, భానుకిరణ్, రాజేందర్‌గౌడ్, యాదయ్య, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

సమస్యలను పరిష్కరిస్తా



ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్ రవీంద్రసాగర్

ఇబ్రహీంపట్నం: ప్రజా సమస్యలపై మున్సిపల్ యంత్రాంగం స్పందించింది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధి గాంధీనగర్, ఏకలవ్య కాలనీ, మంచాలరోడ్డు, మహంకాళి నగర్, బృందావన్, త్రిశక్తి తదితర ప్రాంతాల్లో కమిషనర్ రవీంద్రసాగర్‌తో కలిసి మేనేజర్ ప్రవీణ్‌రెడ్డి, ఏఈ గుణాకర్, డీపీఓ దినేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాబురావు, కాంట్రాక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేందర్‌రావులు పర్యటించారు. స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకుడు సామెల్ వివిధ కాలనీల్లోని వీధిలైట్లు, సీసీరోడ్డు, డ్రైనేజీ, విద్యుత్ పోల్స్ తదితర ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఆయా సమస్యలను పరిష్కారిస్తానని ఈ సందర్భంగా కమిషనర్ రవీంద్రసాగర్.. కాలనీవాసులకు, నేతలకు హామీనిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు ఎల్లేష్, ముసలయ్య, శంకర్, నూతనగంటి పురుషోత్తం, దశరథ, బాలరాజ్, సుశీల పాల్గొన్నారు.

2న హరీశ్‌రావు పర్యటన

పలు కార్యక్రమాలకు హాజరుకావాలని నేతల ఆహ్వానం



హరీశ్‌రావుతో మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, దశరథ్‌నాయక్ తదితరులు

కడ్తాల్: వచ్చే నెల 2న కడ్తాల్ మండలంలోని చరికొండ, ముద్వీన్ గ్రామ పంచాయతీలలో సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు పర్యటించనున్నారని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ తెలిపారు. బుధవారం నగరంలోని హరీశ్ నివాసంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో కలిసి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చరికొండ పంచాయతీ పరిధి బోయిన్‌గుట్టతండాలో సేవాలాల్ మహరాజ్, మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంతో పాటు, ముద్వీన్‌లో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద కుటుంబానికి నిర్మించిన నూతన భవనాన్ని ప్రారంభించాలని హరీశ్‌రావును కోరారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన హరీశ్.. ఏప్రిల్ 2న మండల పర్యటనకు వస్తానని హామీ ఇచ్చారని దశరథ్‌నాయక్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింహగౌడ్, మాజీ ఉప సర్పంచ్ నరేశ్, నాయకులు నరేశ్, జంగయ్య, సాబేర్, అంజి, గోపాల్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

25న మెగా జాబ్‌మేళా

మాడ్గుల: మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గంలో 5వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 25న కల్వకుర్తి పట్టణంలో మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మేళాకు 50కి పైగా కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారని, అర్హతను బట్టి అర్హులకు ఉద్యోగాలు కల్పిస్తారని పేర్కొన్నారు. జాబ్‌మేళాకు వచ్చే వారు, విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

కల సాకారమైన వేళ..



పీఎం, సీఎం, మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నేతలు

ఇబ్రహీంపట్నం: ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ నేతలు ఇబ్రహీంపట్నంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు సంబురాలు చేసుకున్నారు. అనంతరం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సమితి వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగలతో కూడిన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మూడు దశాబ్దాల కల సాకారం అయిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమితి మండల అధ్యక్షుడు సతీష్, నాయకులు బాబు, రవీందర్, సురేందర్, పి.నరేందర్, ఎన్.లక్ష్మయ్య, మహేందర్, చిత్రంకుమార్ ఉన్నారు.